సంగారెడ్డి

నమస్తే తెలంగాణ | మంగళవారం 6 ఆగస్టు 2024 TUESDAY, AUGUST 6, 2024

కలెక్టర్ కన్నెర్ర.. కదిలిన యంత్రాంగం

లింగంపల్లి గురుకులం వద్ద అక్రమ డబ్బాల తొలిగింపు

లింగంపల్లి గురుకుల స్థలంలో డబ్బాలను తొలిగిస్తున్న అధికారులు

మునిపల్లి, ఆగస్టు 5: కలెక్టర్ కన్నెర్రతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఆగస్టు 1న మండల పరిధిలోని లింగంపల్లిలోని గురుకుల పాఠశాలను కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా లింగంపల్లి గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలు తక్షణమే తొలిగించాలని ఆదేశించారు. మండల అధికారులు సోమవారం సంబంధిత అక్రమ డబ్బాలను తొలిగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లింగంపల్లిలోని రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలకు 20 ఎకరాకు సంబంధించి ప్రహరీ లేకపోవడం, ముంబాయి జాతీయ రహదారికి ఆనుకొని హాస్టల్ ఉండడంతో కొందరు అక్రమార్కులు అక్రమంగా డబ్బాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం డబ్బాలు ఉండగా ఆరు డబ్బాలను తొలిగించినట్లు తెలిపారు. మిగిలిన డబ్బాలను కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే తొలిగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో హరినందన్‌రావు, మునిపల్లి నాయబ్ తహసీల్దార్ కృపానందం ఉన్నారు.

రోడ్డుపై వరద నీరు తొలిగింపు

ఇండ్ల మధ్య నిలిచిన వర్షం నీటిని తొలిగిస్తున్న పంచాయతీ సిబ్బంది

జిన్నారం, ఆగస్టు 5: మండలంలోని ఊట్ల గ్రామంలో ఇండ్ల మధ్య రోడ్డుపై వర్షం నీరు నిలవడంపై 'ఇరవై రోజులుగా వరద నీటిలోనే' శీర్షికతో నమస్తే తెలంగాణలో సోమవారం ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ పంచాయతీ సిబ్బంది చేత ఇండ్ల మధ్య నిలిచిన వరద నీటిని తొలిగింపజేశారు. పరిసరాలను శుభ్రం చేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన నమస్తే తెలంగాణకు, అధికారులకు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

సమస్యలు తెలుసుకుంటున్న ఏఈ రవీందర్

గుమ్మడిదల, ఆగస్టు 5: గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు బొంతపల్లి సబ్‌స్టేషన్ ఏఈ రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని కానుకుంట, బొంతపల్లి, వీర న్నగూడెం గ్రామాల్లో ఏఈ తన సబ్బందితో కలిసి పరిశీలించారు. నేరుగా వినియోగదారుల దగ్గరకి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగినా, విద్యుత్ తీగలు కిందికి వచ్చినా, ఇతర సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురవాలని కోరారు.

తహసీల్ కార్యాలయాల్లో ప్రజావాణి

చౌటకూర్, ఆగస్టు 5: మండల కేంద్రం చౌటకూర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 దరఖాస్తులు వచ్చాయి. తహసీల్దార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాల్సి ఉండగా, సిబ్బందిని కూర్చోబెట్టి దరఖాస్తులు స్వీకరించారు. దీనిపై పలువురు నిరసన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ల మిస్సింగ్‌పై 3, భూ సర్వే కోసం, పౌతి అమలు, డీఎస్, సాదా బైనామాలకు సంబంధించి ఒక్కో దరఖాస్తు వచ్చింది. 61 ఏళ్లు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలంటూ దరఖాస్తులు వచ్చాయి.

కంగ్టిలో 5 దరఖాస్తులు

కంగ్టి, ఆగస్టు 5: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. తహసీల్దార్ విష్ణుసాగర్, ఎంపీడీవో సత్తయ్య ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం ఐదు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వెంటనే ఆ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పట్టా పాసు బుక్కులివ్వాలి

- ప్రజావాణికి తరలివచ్చిన మాచిరెడ్డిపల్లి రైతులు
- ప్రజావాణికి 75 అర్జీలు

సంగారెడ్డి కలెక్టరేట్: అర్జీలతో ఝరాసంఘం మండలం మాచిరెడ్డిపల్లి రైతులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 5: తమకు పట్టాదారు పాస్ సుపుస్తకం ఇప్పించాలని కోరుతూ ఝరాసంఘం మండలం మాచిరెడ్డిపల్లి రైతులు కలెక్టరేట్‌కు వచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి వచ్చి అర్జీలు అందజేశారు. మొత్తం 75 అర్జీలు రాగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 21, మిగతావి వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి. ఆయా అర్జీలను జిల్లా రెవెన్యూ అధికారి పద్మ జారాణి స్వీకరించారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వందకుపైగా రైతులు తమకు కొత్త పాసు పుస్తకాలు ఇప్పించాలని ప్రజావాణిలో ఫిర్యాధు చేశారు. తమ వద్ద పాత పాసు పుస్తకాలు ఉన్నాయని, పొజిషన్‌లోనూ ఉన్నామని, అయితే వాటికి సంబంధించిన ధరణి పాసు పుస్తకాలు తమకు ఇప్పటికీ రాలేదని, వెంటనే ఇప్పించాలని కోరారు. ఝరా సంఘం మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బిపాషా తన ఆర్జీని ఇస్తూ సర్వే నంబరు 54/7లో ఐదెకరాల భూమి తన భర్త పట్టాదారుగా ఉండగా, 2006లో భర్త మరణించడంతో నాటి నుంచి అదే భూమిలో సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాని పేర్కొన్నారు. తన జీవనోపాధికి ఆసరగా ఉన్న ఆ భూమి నిమ్జ్‌లో పోయినందున నష్ట పరిహారం ఇప్పించాలని తహసీల్దారును కోరగా, సంబంధిత నంబర్‌లో భూమి లేదని చెబుతున్నారని వాపోయింది. తన భర్త పేరు నుంచి తన పేరుపైకి పౌతి మార్చాలని, నష్ట పరిహారం ఇప్పించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్వో పద్మజారాణి పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయండి

అందోల్, ఆగస్టు 5: మండల పరిధిలోని అక్కాన్‌పల్లి రోడ్డు అధ్వానంగా తయారైందని, తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో మాజీ ఎంపీటీసీ మమత రాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి, ఆగస్టు 5: ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గడీల సురేష్‌గౌడ్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 389, తమ సొంత పట్టా భూమి సర్వే నంబర్ 502లో కొందరు అక్రమ నిర్మాణాలు చేయడంపై అధికారుల దృష్టికి తీసుకొచ్చానన్నారు. అప్పట్లో కలెక్టర్ ఆదేశాలతో కార్యదర్శి అక్రమ నిర్మాణాలను నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పుడు అదే అదే కార్యదర్శి అక్రమ నిర్మాణానికి ఎన్ఏపీ యాప్‌తో ఇంటి నంబర్ కేటాయించడంతో తిరిగి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

బొక్కస్‌గాం సాసైటీలో బోగస్ రుణాలు

జార రాణి, బొక్కస్‌గాం, సిర్గాపూర్

సిర్గాపూర్, ఆగస్టు 5: మండలంలోని బొక్కస్‌గాం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో రైతుల ప్రమేయం లేకుండా రూ.లక్షలు రుణాలు తీసుకున్నట్లు బహిర్గతమైంది. బొక్కస్‌గాం గ్రామానికి చెందిన రైతు రాణీమహిపాల్‌రెడ్డి సోమవారం తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, డీఎస్‌వోకు ఫిర్యాదు చేశారు. ఇంకా ఎంత మంది రైతుల పేరిట బొగస్ రుణాలు ఇచ్చారో తెలియదని అనుమానం వ్యక్తం చేశారు. తన ప్రమేయం లేకుండానే, ఎలాంటి పత్రాలు ఇవ్వకుండానే రూ.5.56 లక్షలు రుణం తీసుకున్నట్లు రుణ ఖాతాలో వెల్లడైందని వాపోయారు. అయితే ఇంత పెద్ద రుణ సహాయం తాను పొందలేదని, తన ఖాతాలో ఆ డబ్బు జమ కాలేదన్నారు. జార లక్ష్మీనారాయణ పేరిట కూడా రూ.3 లక్షలు తీసుకున్నట్లు చూపిస్తున్నది. సొసైటీలో అధికారులు ఇష్టారాజ్యంగా దీర్ఘకాలిక రుణాలు ఇచ్చినట్లు ఉందని, ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సంగారెడ్డి, ఆగస్టు 5: ప్రభుత్వం హాస్టళ్లపై దృష్టి సారించి, విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి అందజేయాలని, హాస్టళ్ల నిర్వహణకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు సరైన వసతులు లేని అద్దె భవనాల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం నూతన వసతిగృహాలను నిర్మించాలని కోరారు. అలాగే విద్యార్థులకు నెలకు రూ.వెయ్యి పాకెట్ మనీ పెంచి ఇవ్వాలన్నారు. పట్టణంలోని బాబానగర్‌లోని ఎస్సీ కళాశాల హాస్టల్ భవనం పురాతనమైనది కావడంతో వర్షం పడితే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటికి ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్, వేడినీళ్లకు గ్రీజర్లు ఉన్నా పని చేయడం లేదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభై నెలలు గడుస్తున్నా నోట్ బుక్కులు, బట్టలు, పెట్టెలు ఇతర సామగ్రి రాలేదని, వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు శివకుమార్, మల్లేశం, సహాయ కార్యదర్శి దాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, మహేశ్, రాజు, పవన్, కృష్ణ, మొగులయ్య, మునీష్, కార్తీక్ పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్ల తనిఖీ

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 5: జిల్లా కేంద్రంలోని బీసీ గురుకుల బాలుర, బాలికల పాఠశాలలు, కళాశాలలను, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలలోని వంటశాలలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. విద్యార్థులతో పలు విషయక అంశాలపై చర్చించారు. డిజిటల్ తరగతులపై ఆరా తీశారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌సీవో ప్రభాకర్, ప్రిన్సిపల్ రజిని, సంతోష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

గుమ్మడిదల, ఆగస్టు 5:ఉద్యోగులకు పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాంచందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన గుమ్మడిదల, దోమడుగు, బొంతపల్లి, అనంతారం, కొత్తపల్లి, కానుకుంట, నల్లవల్లి, తదితర పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు రాజారెడ్డి, సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాజర్ పటేల్, నాయకులు బెల్లంకొండ సంపత్‌కుమార్, నాగరాజు, ఆనంద్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

సంగారెడ్డి, ఆగస్టు 5: ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేసి పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలంగా ఉన్న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సంఘం నాయకులు సంపత్, లియాకత్ అలీ, రుతు, ప్రవీణ, రాహుల్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వం నమోదు

కోహీర్, ఆగస్టు 5: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వరాలు, శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్జున్ చవాన్ అన్నారు. సోమవారం మొగుడంపల్లి మండలంలోని ధనసిరి, గుడుపల్లి, అసద్‌గంజ్, తదితర పాఠశాలల్లో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా నాయకుడు నర్సింగ్ పవార్ పీఆర్టీయూలో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్, జహీరాబాద్ అధ్యక్షుడు తులసీరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం పాల్గొన్నారు.

నక్షబాటను కాపాడాలి

జిన్నారం, ఆగస్టు 5: ఊట్ల శివారులోని సర్వే నంబర్ 527 నుంచి ఉన్న నక్షబాటను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు గ్రామస్తులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించాలని కోరారు.



సంగారెడ్డి కలెక్టరేట్: స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఊరూరా స్వచ్ఛదనం - పచ్చదనం

జిల్లా వ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభమైంది. మొదటి రోజు గ్రామ సభలు నిర్వహించి ఐదు రోజుల కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులు అవగాహన కల్పించారు. ర్యాలీలు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, మంచినీటి సరఫరా, పారిశుధ్యం తదితర సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐదు రోజులు పని చేయాలన్నారు. గ్రామ గ్రామాన పచ్చదనం పెంపొందించాలని, అందుకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కంగ్టిలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, సంగారెడ్డిలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, పటాన్‌చెరులో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 5

అందోల్: డాకూర్‌లో మాట్లాడుతున్న పంచాయతీ అధికారి సాయిబాబా

రామచంద్రాపురం: దోమల మందుని చల్లిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

మొక్కలు నాటడంలో ముందుండాలి



హత్నూరలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, ఆగస్టు 5: మొక్కలు నాటడంలో ప్రతిఒక్కరూ ముందుండాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా హత్నూరలో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి, హరితహారం ద్వారా గ్రామాలు ఎంతో అభివృద్ధిని సాధించాయని తెలిపారు. నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారి మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, తహసీల్దార్ పరిహిన్ షేక్, ఎంపీడీవో శంకర్, ఏపీవో ప్రవీణ్‌కుమార్, నాయకులు నరేందర్, రవికుమార్, శ్రీకాంత్ కిశోర్, ఇబ్రహీం, కృష్ణ గౌడ్, వీరేందర్ ఉన్నారు.

నిత్యం తాగు నీటిని సరఫరా చేయాలి

చిట్కుల్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరి

పటాన్‌చెరు, ఆగస్టు 5: తాగునీరు సరిపోను ఇవ్వాలని చిట్కుల్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో గ్రామ కార్యదర్శి కవిత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు మండల స్పెషల్ ఆఫీసర్ దేవుజా, ఎంపీడీవో యాదగిరి హాజరయ్యారు. పది రోజులకు ఒకసారి తాగునీరు వదులుతున్నారని ప్రజలు ఆరోపించారు. నీటిని వదిలే సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని మండిపడ్డారు. మాజీ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజులు ఇస్నాపూర్‌కు, మూడు రోజులు చిట్కుల్‌కు నీరందిస్తున్నారని చెప్పారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో తాగునీటి కోసం మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులతో మాట్లాడి నిత్యం చిట్కుల్‌కు నీరివ్వాలని ఆదేశించారు. త్వరలో అన్ని ఇండ్లకు తాగు నీరందిస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో పారిశుధ్యానికి నిధులు వెచ్చించాలన్నారు. కార్యదర్శి కవిత మాట్లాడుతూ నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిని తొలిగిస్తామని తెలిపారు. బోధకాలు వ్యాధి నివారణకు ఇంటింటికీ ట్యాబ్లెట్లు ఇస్తారని, వాటిని వాడాలని వైద్యులు కోరారు. జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో కలిసి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీ నిర్వహించారు.

బైక్ దొంగల అరెస్టు

బీడీఎల్ పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

పటాన్‌చెరు, ఆగస్టు 5: బైక్‌లు దొంగతనం చేస్తున్న దొంగలను బీడీఎల్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పోలీసులు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న బైక్ దొంగలను పట్టుకున్నట్లు వివరించారు. పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీడీఎల్ భానూర్ సీఐ స్వామిగౌడ్, పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మహమ్మద్ షర్ఫుద్దీన్ (19), గుడాల తిలక్ (19), ఎస్బా (19), ఒక బాల నేరస్తుడు అనుమానస్పదంగా కనిపించారు. వారిని ప్రశ్నిస్తే బైక్‌ల దొంగతనాలు చేస్తున్నామని ఒప్పుకున్నారు. మరో నిందితుడు రంజాన్ పరారీలో ఉన్నాడని తెలిపారు. వీరు మహ్మద్ అష్రఫ్ (36), సయ్యద్ సాజిద్‌లకు వాహనాలు అమ్మేవారని పోలీసులు తెలిపారు. వీరంత నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు. పాత నేరస్తులని తేలింది. దొంగతనం చేయబడిన ఏడు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను పట్టుకోనడంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎండీ ఇక్బాల్‌భాషా, రమేశ్, ఆనంద్, కృష్ణ, సౌత్‌వెస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, ఎస్ఐ చరత్‌చంద్ర పాల్గొన్నారు. వీరిని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అభినందించారు. పట్టుబడ్డ దొంగలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

బీ ఆప్తోమెట్రీతో ఉజ్వల భవిష్యత్

మాట్లాడుతున్న సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ

పటాన్‌చెరు, ఆగస్టు 5: ప్రముఖ నేత్ర వైద్య సంస్థ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో బీ.ఆప్తోమెట్రీ కోర్సును నిర్వహిస్తున్నది. సోమవారం కొత్త బ్యాచ్ ప్రారంభించి గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ మాట్లాడారు. బీ.ఆప్తోమెట్రీకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. పర్యావరణంలో వస్తున్న మార్పులతో కంటి సమస్యలు, దృష్టి లోపాలు పెరుగుతున్నాయన్నారు. దానిపై లోతైన అవగాహనకు ఈ కోర్సు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ శ్రీకాంత్ భరద్వాజ్, డాక్టర్ విజయ్‌కుమార్, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రెజా, కార్యక్రమ సమన్వయకర్త- భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టీ విశ్వం పాల్గొన్నారు.

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

సంగారెడ్డి, ఆగస్టు 5: కేరళలోని వయనాడ్‌లో జరిగిన ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు సేకరించి వాయనాడ్‌కు పంపించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

బొల్లారం, ఆగస్టు 5: మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం మున్సిపల్ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్ ఆధ్వర్యంలో కమిషనర్ మంగతాయారును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ ఏఈఈ కిష్టయ్య మంగళవారం వార్డులో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నేరస్తుడికి జరిమానా

కల్హేర్, ఆగస్టు 5: వ్యక్తిని గాయపర్చిన కేసు పూర్వపరాలను పరిశీలించిన అనంతరం నారాయణఖేడ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మందని శ్రీధర్ నిందితుడికి రూ.3 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ వెంకటేశం తెలిపారు. మండల పరిధిలోని బీబీపేట్ గ్రామానికి చెందిన బేగరి భూమయ్య మార్డి గ్రామానికి చెందిన గూల దత్తుపై పాత కక్షలతో చెరువు వద్ద చేపలు పట్టే సమయంలో గొడవపడ్డారు. 2017లో గూల దత్తును బేగరి భూమయ్య గూల దత్తును గాయపర్చడంతో బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన జడ్జి భూమయ్యకు రూ.3 వేలు జరిమానా వేశారని ఎస్ఐ తెలిపారు.

విరాళం అందజేత

జిన్నారం, ఆగస్టు 5: జిన్నారంలో నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి భక్తులు విరాళం అంజేశారు. సోమవారం గ్రామానికి చెందిన నీలం నర్సింలు రూ.35 వేలు, భిక్షపతిచారి రూ.15,116 విరాళం ఆలయ కమిటీకి అందజేశారు. ప్రతాప్‌రెడ్డి, లక్ష్మణ్‌గుప్తా, శ్రీనివాస్‌యాదవ్, రాజుగౌడ్, ప్రభాకర్, శంకరయ్య, బుక్క శ్రీకాంత్, శ్రీధర్‌చారి, మందరమేశ్ ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాలి



విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

కోహీర్, ఆగస్టు 5: ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాలని సీపీఎం ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం బస్తీబాటలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని పలు పాఠశాలలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. కేరళాలోని వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు జహీరాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విరాళాలు సేకరించారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. సీపీఎం నాయకులు సీలీమోద్దీన్, నరేశ్, బక్కన్న, తదితరులున్నారు.

ఉర్దూ ఉపాధ్యాయులు ప్రతిపాదనలు పంపండి

డీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న జాకీర్ హుస్సేన్ తదితరులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 5: జిల్లాలోని ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు అవసరాల కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా విద్యాధికారి ఆహ్వానించినట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ స్టేట్ కౌన్సిలర్ మహ్మద్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తూ ఉర్దూ అకాడమీకి ప్రతిపాదనలు పంపాలని కోరారు. స్పందించిన డీఈవో సంబంధిత అధికారులకు వెంటనే రిప్రజెంటేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలోని చాలా పాఠశాలల్లో ఉ